ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.02.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్‌కు భారత్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

2. 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది.

3. దేశ యువత, ఆవిష్కరణలు, పర్యావరణ వ్యవస్థ – దేశాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.

4. ఐసీసీ టి20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా ఈరోజు చెన్నైలో జరిగే సూపర్ 8 గ్రూప్ 1 మ్యాచ్‌లో భారత్ - జింబాబ్వేతో తలపడుతుంది.

-----------------------

**PM**

ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్‌కు భారత్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ - నెస్సెట్‌ను ఉద్దేశించి నరేంద్ర మోదీ తొలిసారిగా చేసిన ప్రసంగంలో ఇజ్రాయెల్ కు సంఘీభావ సందేశం ఇచ్చారు. ఉగ్రవాదం - ప్రతిచోటా శాంతికి ముప్పు కలిగిస్తుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తి శక్తితో ఎదుర్కోవాలనే భారత దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

**S/B - PM**

**NSD**

--------------------

**PM - KNESSET MEDAL**

భారత్ - ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా 'స్పీకర్ ఆఫ్ ది నెస్సెట్ మెడల్' ప్రదానం చేశారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన నెస్సెట్ అత్యున్నత గౌరవ పతకాన్ని అందుకున్న మొదటి వ్యక్తి భారత ప్రధాన మంత్రి నరేందర్ మోదీ అయ్యారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో నరేంద్ర మోదీ ప్రసంగించిన అనంతరం నెస్సెట్ స్పీకర్ - అమీర్ ఒహానా ఈ అవార్డును ప్రదానం చేశారు.

ప్రధానమంత్రికి నెస్సెట్ స్పీకర్ పతకం అందుకోవడం ఆయన రాజనీతిజ్ఞతను ప్రస్ఫుటం చేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది దేశాల మధ్య సంబంధాలను పెంపొందించి, పరస్పర సాధికారత కోసం మానవాళి సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.

**NSD**

**--------------------**

**EC - RS POLLS NOTIFICATION**

10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరోజు నుండి మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. వచ్చే నెల 16న పోలింగ్ జరుగుతుంది.

మహారాష్ట్రలో ఏడు స్థానాలు, తమిళనాడులో ఆరు స్థానాలు, బీహార్, పశ్చిమ బెంగాల్‌లో ఐదేసి, ఒడిశాలో 4, అస్సాంలో 3, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, హర్యానాలో 2 స్థానాల చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక స్థానం ఖాళీగా ఉన్నాయి.

కేంద్ర మంత్రులు రామ్‌నాథ్ ఠాకూర్, రామ్‌దాస్ అథవాలే, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, ఎన్‌సిపి-ఎస్పీ నాయకుడు శరద్ పవార్, ఆర్ఎల్ఎం నాయకుడు ఉపేంద్ర

కుష్వాహ్, కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి, ఎఐఎడిఎంకె నాయకుడు ఎం తంబిదురై, డిఎంకె నాయకుడు తిరుచ్చి శివ - ఏప్రిల్‌లో రాజ్యసభలో తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకుంటున్న వారిలో ఉన్నారు.

**NSD**

**--------------------**

**CANADA PM VISIT**

కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ రేపటి నుండి మార్చి 2 వరకు భారత్ లో పర్యటిస్తారు. మార్క్ కార్నీ – ప్రధానమంత్రిగా భారత్ లో చేసే మొదటి అధికారిక పర్యటన ఇది. కార్నీ రేపు ముంబై చేరుకుని వివిధ వ్యాపార కార్యక్రమాల్లో పాల్గొంటారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్ - కెనడా CEOలు, పరిశ్రమలు, ఆర్థిక నిపుణులు, ఆవిష్కర్తలు, విద్యావేత్తలు అలాగే భారత్ లోని కెనడా ప్రతినిధులతో కార్నీ సంభాషిస్తారు.

మార్చి 1న కార్నీ న్యూఢిల్లీకి చేరుకుంటారు. మరుసటి రోజు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ప్రతినిధి బృందం స్థాయి చర్చలు జరుపుతారు. భారత్ - కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలోని వివిధ రంగాలలో ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఇరువురు నాయకులు సమీక్షిస్తారు. వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, కీలకమైన ఖనిజాలు, వ్యవసాయం విద్య, పరిశోధన, ఆవిష్కరణ, ప్రజల మధ్య కీలక సంబంధాలు వంటి రంగాల్లో కొనసాగుతున్న సహకారాన్ని కూడా వారు సమీక్షిస్తారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ఇద్దరు నాయకులు అభిప్రాయాలు పంచుకుంటారు.

ఇరువురు నాయకులు ఆ రోజు సాయంత్రం జరగనున్న ఇండియా-కెనడా CEOల ఫోరమ్‌కు హాజరవుతారు.

**NSD**

**--------------------**

**GOYAL ENTREPRENEUR**

దేశ యువత, ఆవిష్కరణ, పర్యావరణ వ్యవస్థ – దేశాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. నిన్న ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన.... అభిరుచి, ఆవిష్కరణ, నైపుణ్యం కలిగిన యువత - భారత్ కు ఒక మూల స్తంబమని అన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన AI సమ్మిట్ సందర్భంగా, బలమైన ప్రపంచ స్పందన భారతదేశ సాంకేతిక పర్యావరణ వ్యవస్థ లోతు, పరిపక్వతను ప్రతిబింబిస్తుందని అన్నారు. AI - ఉపాధిని తొలగించడం లేదని అది రూపాంతరం చెందుతుందని మంత్రి చెప్పారు. దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 2.3 మిలియన్ల మంది STEM గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, దానికి అనుగుణంగా యువత ప్రతిభను కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

AI - ఉద్యోగాలను సృష్టిస్తుందని, ఎగుమతులను పెంచుతుందని, సైబర్ భద్రత, డేటా రక్షణ, పరిపాలన నైపుణ్యాలకు డిమాండ్‌ను పెంచుతుందని పియూష్ గోయల్ అన్నారు. భారత్ - 38 దేశాలతో తొమ్మిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని, ఇది భారతీయ వస్తువులు, సేవలకు విస్తృత మార్కెట్ కల్పిస్తుందని గోయల్ చెప్పారు.

**NSD**

**--------------------**

**PM INSTAGRAM**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో 100 మిలియన్ల మంది ఫాలోవర్ల చారిత్రాత్మక మైలురాయిని అధిగమించారు. ఇన్ స్టాగ్రామ్ లో ఈ ఘనత సాధించిన మొదటి ప్రపంచ నాయకుడు, రాజకీయ నాయకుడిగా నిలిచారు. ప్రధానమంత్రి మోదీ 2014లో ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. ఆయనకు ఇన్‌స్టాగ్రామ్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే రెండింతలు ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు.

**NSD**

**--------------------**

**DAY PM HM DM- VEER SAVARKAR**

వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు అర్పించారు. దేశాన్ని బానిసత్వ సంకెళ్ల నుండి విముక్తి చేయడానికి వీర్ సావర్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వం, విజయాలు భావి తరాలకు స్ఫూర్తినిస్తూంటాయని మోదీ అన్నారు.

బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం, సాంస్కృతిక స్వేచ్ఛ కోసం ఏకకాలంలో పోరాడిన స్వాతంత్ర్య ఉద్యమ వీరులలో వీర్ సావర్కర్ ఒకరు అని హోంమంత్రి అమిత్ షా అన్నారు. తన విప్లవాత్మక ఆలోచనలతో స్వాతంత్ర్య ఉద్యమానికి సైద్ధాంతిక పునాదిని సావర్కర్ అందించారని అన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి, మహిళా విద్యను ప్రోత్సహించడానికి సావర్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని అమిత్ షా పేర్కొన్నారు.

వీర్ సావర్కర్ ధైర్యం, త్యాగం, దేశం పట్ల అచంచలమైన అంకితభావం - భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక అధ్యాయాన్ని సూచిస్తాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

**NSD**

--------------------

**MAOISTS ENCOUNTER CHHATTISGARH**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఈరోజు భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుండి మూడు రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర యాదవ్ తెలిపారు. బీజాపూర్‌లోని ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా దళాల సంయుక్త బృందం గాలింపు చర్యలు చేపట్టింది. ఈ ఆపరేషన్ సమయంలో, మావోయిస్టులు - భద్రతా బృందంపై కాల్పులు జరిపడంతో, భద్రతా దళాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతోంది.

**NSD**

--------------------

**CRICKET T20 WORLD CUP**

ఐసిసి టి20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే సూపర్ 8 గ్రూప్ 1 మ్యాచ్ లో వెస్టిండీస్ - దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగే సూపర్ 8 గ్రూప్ 1లో జరిగే మరో మ్యాచ్‌లో భారత్ - జింబాబ్వేతో తలపడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది.

కాగా నిన్న రాత్రి కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియంలో జరిగిన సూపర్ 8 గ్రూప్ 2 మ్యాచ్‌లో న్యూజిలాండ్ – శ్రీలంక పై 61 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

--------------------

**TRIPTI ::JATIN DP-I**

**26.02.2026**

**EC - RS POLLS NOTIFICATION**

The Election Commission has issued notification for biennial polls for 37 **Rajya Sabha seats in 10 states.** Nominations can be filed from today till 5th March. Polling will be held on the 16th of next month.

Seven seats in Maharashtra, six seats in Tamil Nadu, five seats each in Bihar and West Bengal, four seats in Odisha, three seats in Assam, two seats each in Telangana, Chhattisgarh and Haryana, and one seat in Himachal Pradesh are falling vacant.

Union Ministers Ramnath Thakur and Ramdas Athawale, Rajya Sabha Deputy Chairman Harivansh, NCP-SP leader Sharad Pawar, RLM leader Upendra Kushwaha, Congress leader Abhishek Manu Singhvi, AIADMK leader M Thambidurai, and DMK leader Tiruchi Shiva are among those who are completing their tenure in the Upper House in April.

The Election Commission has directed that only integrated violet-

coloured sketch pens of pre-fixed specification, provided by the Returning Officer, shall be used for the purpose of marking preferences on the ballot paper. It said no other pen shall be used for marking preferences in the Rajya Sabha elections. The Poll Body said that adequate measures for close monitoring of the election process by appointing observers shall be taken to ensure a free and fair election.

**<><><>ANUPAM MISHRA/MAIL/1049**

**TRIPTI ::JATIN DP-I**
**26.02.2026**

**MAOISTS ENCOUNTER CHHATTISGARH**

In Chhattisgarh, two Maoists were killed in an encounter with security forces in Bijapur district today. Three rifles and other weapons and ammunition have been recovered from the spot.

District Superintendent of Police Dr. Jitendra Yadav said, a joint team of the security forces, had launched a search operation after receiving information about the presence of Maoists in the Indravati river area of Bijapur. During the operation, the Maoists ambushed the security team and opened fire on the security personnel. In the retaliatory action by the security forces, two Maoists were neutralised. Search operation is going on in the area.

**<><><>VIKALP SHUKLA/CHHATTISGARH /MAIL/1043**

Prime Minister Narendra Modi has said that India stands firmly and with full conviction with Israel in the fight against terrorism. In a first-ever address to Israeli parliament - Knesset by an Indian Prime Minister, Mr Modi delivered a powerful message of solidarity with Israel, asserting that terrorism anywhere threatens peace everywhere. In his landmark speech, which received a huge applause by Israeli parliamentarians on a number of occasions, Mr Modi showed India's strong resolve to combat terrorism with full force.

**[S/B-PM- TERRRORISM - 35 SECS]**

**<><><>**

The Prime Minister conferred with the 'Speaker of the Knesset Medal' in recognition of his exceptional contribution to strengthening strategic

relations between India and Israel.The Indian Prime Minister is the first leader to receive this medal, which is the highest honour of the Knesset, the Israeli Parliament. The award was conferred by Knesset Speaker Amir Ohana after Prime Minister Modi's address at the Israeli Parliament.

**<><><>**

**TRIPTI ::JATIN DP-I**

**26.02.2026**

**CANADA PM VISIT**

Prime Minister of Canada, Mark Carney, will pay an official visit to India from tomorrow untill to 2nd March. This will be Prime Minister Carney's first official visit to India. External Affairs Ministry said in a statement that on Prime Minister Carney will arrive in Mumbai on the 27th of this month. Over the next two days, he will participate in separate business engagements, interact with Indian and Canadian CEOs, industry and financial experts, innovators, educators as well as Canadian Pension Funds based in India.

Prime Minister Carney will arrive in New Delhi on 1st of March. The next day, Prime Minister Narendra Modi and the Canadian Prime Minister will hold delegation-level talks at Hyderabad House. Both leaders will review the progress achieved till date across diverse areas of the India - Canada Strategic Partnership. They will also take stock of ongoing cooperation in key pillars including trade and investment; energy; critical minerals; agriculture; education, research, and innovation; and people-to-people ties. The two leaders will also exchange views on regional and global developments.

Prime Minister Modi and Prime Minister Carney are also scheduled to attend the India-Canada CEOs Forum scheduled later in the day.

Our correspondent reports that the visit comes at an important juncture in normalization of India-Canada bilateral relations. The two Prime Ministers have earlier agreed to pursue a constructive and balanced partnership grounded in mutual respect for each other's concerns and sensitivities, strong people-to-people ties, and growing economic complementarities. The forthcoming meeting between the leaders will provide an opportunity to reaffirm the positive momentum and shared vision of India and Canada in building a forward-looking partnership.

**<><><>SUPARNA/MAIL/1048**

**TRIPTI ::JATIN DP-I**
**26.02.2026**
**GOYAL ENTREPRENEUR**

Union Minister of Commerce and Industry Piyush Goyal has said, India’s youth and innovation ecosystem are driving the growth story of the country. He said this while delivering the keynote address at the EY Entrepreneur of the Year Awards in Mumbai yesterday. The minister said, passion, innovation and skilled manpower are India’s biggest competitive strengths. He said, during the recent AI Summit held in New Delhi, strong global response reflected the depth and maturity of India’s technology ecosystem. The Commerce Minister asserted that, AI will transform employment rather than eliminate it. He noted that India produces about 2.3 million STEM graduates every year and has a vast pool of young, adaptable talent.

Calling AI the next big inflection point after the Y2K era, he said it will create higher-value jobs, boost exports and increase demand for skills in cyber security, data protection and system governance. Mr Goyal also highlighted that India has signed nine Free Trade Agreements covering 38 countries, providing wider market access for Indian goods and services.

Congratulating the award winners, he said India’s growth journey will continue relentlessly, powered by its entrepreneurs and youth, and urged all stakeholders to work collectively to realise the vision of Viksit Bharat.

**<><><>BHAVANA GOKHALE/MUMBAI/MAIL/1027**

**TRIPTI DP-I**
**26.02.2026**
**DAY PM HM DM- VEER SAVARKAR**

Prime Minister Narendra Modi, Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh have paid tributes to the great revolutionary freedom fighter Veer Savarkar on his death anniversary today. In a social media post, Prime Minister Modi said, Veer Savarkar dedicated his life to freeing the country from the shackles of slavery. He said, the freedom fighter’s personality and achievements will continue to inspire every generation to serve the nation.

The Home Minister said, Veer Savarkar was one of the heroes of the freedom movement who fought for independence from British rule and for cultural freedom simultaneously. He added that Mr Savarkar provided the

ideological foundation for the freedom movement with his revolutionary ideas and inspired the youth with his courageous campaigns, from India to England. Mr Shah noted that Savarkar devoted his life to the eradication of untouchability and the promotion of women's education.

Defence Minister Rajnath Singh said, Veer Savarkar's indomitable courage, unparalleled sacrifice and unwavering dedication to the nation mark a glorious chapter in India's freedom struggle.

**<><><> ANKIT/ARZOO/1014**

Prime Minister Narendra Modi has crossed the historic milestone of 100 million followers on Instagram, becoming the first world leader and politician to achieve this feat on the platform. PM Modi joined Instagram in 2014. He has more than twice as many followers as US President Donald Trump on Instagram. The total count of followers of the next five major world leaders is lower than PM Modi's individual follower count.